## ఈఎంఆర్ఐలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

**పాపన్నపేట, మార్చి 3, ప్రభాతవార్త:**

ఈఎంఆర్ఐ సంస్థలో ప్లిట్ కో-ఆర్డినేటర్గా సేవలందించేందుకు అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి మెదకన జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్, మెదక్ జిల్లా కో-ఆర్డినేటర్ మహేష్కుమార్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పుల 6. 8వ తారీఖులలో ఒరిజినల్ దృవపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్సు పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. డిప్లమా మెకానికల్ ఇంజినీరింగ్, బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ ఉత్తీర్ణులైన వారు ధరఖాస్తు చేసుకునేందుకు ఆర్హులని సూచించారు. ఆటో మొబైల్ రంగంలో రెండు నుంచి నాలుగు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాల్సిందిగా పేర్కొన్నారు. హైద్రాబాద్, మేడ్చేల్, నిజామాబాద్లతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్వ్యూలు కొనసాగుతాయన్నారు. పూర్తి వివరాల కొరకు 7995061581ను సంప్రదించాలని వారు సూచించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మహిళా దినోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచ మహిళా దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను అదేశించారు. శనివారం అయన జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజా శర్మ, అధికారులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించే ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 8న ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంత్రి తన్నీరు హరీష్రావు అదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని హైస్కూల్ మైదానంలో వివిధ రంగాలకు చెందిన మూడు వేల మంది మహిళాలతో ప్రపంచ మహిళా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళా దినోత్సవానికి 3 వేల మంది మహిళాలు హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ దేవరెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, డిఆర్డిఓ గోపాల్రావు, డిపిఓ దేవికదేవి, మున్సిపల్ కమిషనర్ సంపత్కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.



అక్రమ లేవుట్ కూల్చివేతను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారుల దృశ్యం

## మిర్జాపూర్లో అక్రమ లేవుట్ కూల్చివేత

**న్యాల్కల్, మార్చి 4, ప్రభాతవార్త:** జహీరాబాద్-బీదర్ రోడ్డులో మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామ శివారులో అక్రమంగా నిర్మిస్తున్న లే అవుట్ను అధికారులు శనివారం ధ్వంసం చేశారు. గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా లేవుట్ వేస్తున్నారన్న ఫిర్యాదుతో స్పందించిన జిల్లా పంచాయితీ అధికారి లేవుట్ను కూల్చేయాలని మండల, గ్రామ పంచాయితీ అధికారికి ఆదేశాల జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. శనివారం ఉదయం పోలీసు శాఖతో సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు అక్రమంగా నిర్మిస్తున్న లే అవుట్ను ధ్వంసం చేశారు. పరిస్థితి అదుపుతప్పకుండా హద్నూర్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎక్కెలిన నిర్మలా జగన్నాథ్రెడ్డి, ఉప సర్పంచ్ సుజాత శంకర్, వార్డు సభ్యులు, ఎంపిఓ సురేష్, పంచాయితీ కార్యదర్శులు గాయత్రి, నాగభూషణం, పోలీసులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ను సందర్శించిన డిఆర్ఎం అరుణ్కుమార్ గుప్తా

**-స్టేషన్లో త్వరలోనే పలు మార్పులు చేర్పులు**



జహీరాబాద్లో రైల్వే స్టేషన్ను సందర్శిస్తున్న సికింద్రాబాద్ డిఆర్ఎం అరుణ్కుమార్ గుప్తా దృశ్యం

**జహీరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్లో త్వరలోన పలు మార్పులు, చేర్పులు చేయనున్న తరుణంలో శనివారం సికింద్రాబాద్ డిఆర్ఎ అరుణ్కుమార్ గుప్తా, రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అరుణ్కుమార్ గుప్తా మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ రైల్వే స్టేషన్లో బీదర్ నుంచి కల్బుర్గి వరకు రైల్వే సర్వీసును బీదర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బాగవంత్ ఖుబు పచ్చజండా ఊపి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. జహీరాబాద్ స్టేషన్ను అమృత్ భారత్ స్టేషన్ పథకంలో స్టేషన్ను అభివృద్ది చేయడం జరుగుతుందన్నారు. స్టేషన్లో ఇటీవల పార్కింగ్ సౌకరాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా భాతర దేశంలో 1275 రైల్వే స్టేషన్లను ఎంపిక చేయనున్నట్లు వివరించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కోసం 39 రైల్వే స్టేషన్ను ఎంపిక చేయడం పూర్తయిందని, అందులో జహీరాబాద్ రైల్వే స్టేషన్ ఉందని గుర్తు చేశారు. రైల్వే స్టేషన్లో ప్రయాణీకుల కోసం విశ్రాంతి గదులు, ప్లాట్ ఫార్మ్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు.

## ఇంటర్ పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలి : అదనపు కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఇంటర్ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్రెడ్డి అధికారులను అదేశించారు. ఈనెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలపై శనివారం కలెక్టర్ కార్యాలయంలో అయన సంబందితశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇంటర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇంటర్ ఎడ్యుకేషన్, రెవెన్యూ, పోలీసు, మెడకల్, అర్టీసి, ట్రాన్స్పోర్టు, పోస్టల్, ఎలక్ట్రిసిటి తదితర శాఖలు నిర్వహించాల్సిన విధులపై సమీక్షించి తగు అదేశాలు జారీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 8030 మంది, ఒకేషనల్ విద్యార్థులు 3136 మంది, మొత్తం 11166 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 8316 మంది, ఒకేషనల్ విద్యార్థులు 3140 మంది మొత్తం 11456 మంది పరీక్షలు రాయనున్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాలతో పాటు ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 22622 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాస్ కాపియింగ్ లేకుండా జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అర్టీసి అధికారులు సమయానికి పరీక్ష కేంద్రాలకు బస్సులు నడపాలన్నారు. విద్యుత్కు అంతరాయం కల్గకుండా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండో సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. సమావేశంలో ఇంటర్ అధికారి సూర్యప్రకాష్, ఏసీపీ దేవరెడ్డి, డిఎంఅండ్హెచ్ఓ కాశీనాథ్, కలెక్టరేట్ ఏవో రెహమాన్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమీక్షిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్రెడ్డి

# మానసిక ఒత్తిడులు, ఆందోళనకు గురికావొద్దు

**ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**
**కలెక్టర్ విద్యార్థులకు సూచన**

**మెదక్ అర్బన్, మార్చి4 ప్రభాతవార్త:**

విద్యార్థులు మానసిక ఒత్తిడులు, ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, విజయతం తథ్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం స్థానిక టీఎన్జీవో భవన్లో వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న 150 మంది ఎస్సీ విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ తరగతి కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నాయని భయపడొద్దని, చదువుపు దృష్టి పెట్టి చక్కటి ప్రణాళికతో, ఇష్టంతో చదవాలని సూచించారు. వివిధ సబ్జెక్టుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే మెళకువలు నేర్పించడంతో పాటు, పరీక్ష పేపర్ ఏ విధంగా ఉంటుందో తెలియజేస్తారని, గ్రూస్ స్టడీ చేస్తూ డిస్కషన్స్ ద్వారా అధ్యయనం చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు, సహాయం అందిస్తుందని, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ స్నాక్స్ అందిస్తుందని, వచ్చే సంవత్సరం నుండి డైట్ చార్జీలు 25 శాతం మేర పెంచనుందన్నారు. అధ్యాపకులు మేమున్నామని ధీమా, భరోసా విద్యార్థులకు కల్పించాలని, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్గనిర్దేశం చేయాలన్నారు. గత సంవత్సరం నుండి ఎస్సీ అభివృద్ధి శాఖ పదవ తరగతిలో పదికి పది జీపీఏ తెచ్చుకున్న వారికి 5,000 రూపాయలు, 9.5 ఆపై జీపీఏ తెచ్చుకున్న వారికి 1500 రూపాయల ప్రోత్సహకం ఇస్తుందని, ప్రతి విద్యార్థి ఈ ప్రోత్సాహకం అందుకునేలా చదువులో రాణించాలన్నారు. విద్యార్థులు ఓ లక్ష్యం ఏర్పరుచుకొని, ఆ లక్ష్యం అనుభూతి ఇమాజిన్ చేసుకుంటే, మీలో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ, సహాయ బీసీ అధికారి నాగరాజు, టీఎన్జీవో అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్, సైకాలజీ ఎక్స్పర్ట్స్ తదితరులు పాల్గొన్నారు.



ప్రేరణ తరగతి కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

**ప్రజలతో మమేకం కావడం ద్వారా ఎంతో విలువైన సమాచారం లభిస్తుంది..**

క్షేత్ర స్థాయిలో పర్యటనలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో మమేకం కావడం ద్వారా ఎంతో విలువైన సమాచారం లభిస్తుందని, మంచి అనుభవం వస్తుందని, ఇది ప్రాజెక్ట్ వర్క్కు ఎంతో దోహపడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రాజెక్ట్ వర్క్లో భాగంగా శనివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం నుండి వారం రోజుల పాటు వివిధ అంశాలపై అధ్యయనం చేసేందుకు వచ్చిన 20 మంది ఇండియన్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సర్వీసెస్ అధికారులకు సూచించారు. ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్లలో విధులు నిర్వహిస్తున్న 2020, 2021, 2022, 2023 బ్యాచ్లకు చెందిన 20 మంది ఇండియన్ సర్వీసెస్ అధికారులు జిల్లాలో ఈ నెల 4 నుండి 10 వరకు నిర్దేశించిన గ్రామాల్లో విడిది చేసి అక్కడ అమలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను నిశితంగా పరిశీలించి గ్రామస్థులో ముఖాముఖి అవుతారు. ఒక్కో బ్యాచ్లో 5 మంది అధికారులు చొప్పున జిల్లాలో ఎంపిక చేసిన నార్సింగి మండల వల్లూరు, తూప్రాన్ మండలం మల్కాపూర్, ఇస్లాంపూర్, శివ్వంపేట మండలం ఏదులాపూర్ గ్రామాలలో వారం రోజుల పాటు బస చేసి అక్కడి పరిస్థితులను, కార్యక్రమాలను అధ్యయనం చేస్తారు. అంతకుముందు జిల్లా సమగ్ర సమాచారం, స్థితిగతులపై డీఆర్డీవో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డీఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా, మండల పరిషత్ అధికారులు, మానవ వనరుల అభివృద్ధి కేంద్ర ప్రాంతీయ శిక్షణ మేనేజర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ఆగ్రహం



సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

**పెద్దశంకరంపేట, మార్చి4 ప్రభాతవార్త:**

విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ఎంపీపీ జంగం శ్రీనివాస్తో పాటు మండల సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పెద్దశంకరంపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వ సభ్య సమావేశాన్ని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను సభలో చదివి వినిపించారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలో సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు ఇచ్చిన వారి పనులు మాత్రమే చేస్తున్నారని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సిబ్బంది గ్రూపులుగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మన ఊరు మన బడి పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో వీలైనంత తొందరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎంపీపీ సూచిం చారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అంగన్వాడీ ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. మార్చి చివరి తేదీ లోపు గ్రామాలలో అన్ని పనులు పూర్తి చేసుకుంటేను బిల్లులు ప్రభుత్వం మజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాధాన్యతతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, ఎంపీటీసీలు దత్తు, స్వప్న, రాజేశ్వర్, కోఆప్షన్ సభ్యులు యాదుల్, సర్పంచులు కుంట్ల రాములు, సుధాకర్, అంజిరెడ్డి, అనంతరావు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్కు ఇక వీఆర్ఎస్ తప్పదు

**-టీడీపీటికి పూర్వ వైభవం తీసుకొస్తాం**
**-టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకే. గంగాధర్రావు**

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి3 ప్రభాతవార్త:**

ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఇక వీఆర్ఎస్ తప్పదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకే. గంగాధర్రావు విమర్శించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు శనివారం మెదక్ పట్టణంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గంగాధర్రావు మాట్లడుతూ తెలంగాణలో టీడీపీకి బలమైన క్యాడర్ ఉందని, గ్రామాల్లోకి వెళితే ప్రజలు పార్టీని అక్కున చేర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పాలనలో కుటుంబ పాలన సాగుతోందని, ఎనిమిదేండ్లుగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. ప్రజలు బీఆర్ఎస్కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ పిలుస్తోంది.. ఇతర పార్టీల్లోకి వెళ్లిన వారు తిరిగి రండి అని ఆయన పిలుపునిచ్చారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుల హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, హైదరాబాద్ మహానగరంగా ఉందంటే అది చంద్రబాబు చలువేనన్నారు. పార్టీ కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి అఫ్జల్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యాన్ని నింపింది టీడీపీ పార్టీయే అన్నారు. నేడు బీఆర్ఎస్ ఉన్నవారంతో టీడీపీవో శిక్షణ పొందినవారే అన్నారు. టీడీపీ యువతకు పెద్దపీట వేస్తుందని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రకమంలో మెదక్ పట్టణ అధ్యక్షులు కరీం, మెదక్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, హవేళిఘనపూర్ మండల అధ్యక్షులు దమ్ము యాదగిరి, చిన్నశంకరంపేట మండల అధ్యక్షులు ప్రభాకర్, టీడీపీ ప్రచార కార్యదర్శి కరుణాకర్, నాయకులు వెంకటేశం, దుర్గాప్రసాద్, వెంకటేశం, నర్సింలు, షాహిద్, పెంటయ్య, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల ఆదాయం మెరుగు..

# భక్తులకు సౌకర్యాలు కనుమరుగు

**-దాతల షెడ్డు సరే.. దేవాదాయ షెడ్డు ఏవి**
**-జారతరప్పుడే పారిశుధ్యం.. తదుపరి బాధ్యుల చోద్యం**
**-అప్రతిష్టపాలవుతోన్న ఏడుపాలయ కీర్తి**

**పాపన్నపేట, మార్చి 4, ప్రభాతవార్త:** ఆలయానికి భక్తుల తాకిడి పెరిగితే సౌకర్యాలు కల్పించి ఆలయాభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఏడుపాయల వనుదర్గా భవాని మాత కీర్తి విస్తరిస్తున్న కొలది భక్తులకు సౌకర్యాల కల్పనలో బాధ్యులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... ఆలయంలో దశాబ్ద క్రితం ఉన్నత అభివృద్ధి పనులే తప్ప కొత్తగా చేసింది శూన్యం అని చెప్పవచ్చు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఆది, మంగళ, గురు, శుక్రవారాల్లో పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ఉంటారు. ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత పెరగడంలో భక్తులు రోగాల బారిన పడుతున్నారు. ఆలయానికి భక్తుల తాకిడి పెరగడంతో హుండీ ఆదాయం రెట్టింపవుతోంది. ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం దశాబ్దం క్రితం 30వరకు షెడ్లు ఉండగా ప్రస్తుతం 56 షెడ్లు కానవస్తున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులతో పాటు ప్రభుత్వం ప్రతి ఏడు కోట్లాది రూపాయలు సమకూర్చుకుంటున్నా భక్తులకు వసతి కల్పించడంలో మాత్రం అధికారులు విఫలమవుతున్నారని భక్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ఆవరణలో తాతల సహకారంతో నిర్మించిన షెడ్లు కానవస్తాయి కాని దేవాదాయ శాఖ నిర్మించిన షెడ్లు కానరావు. భక్తులకు షెడ్డును వేయి రూపాయల నుంచి 3వేల రూపాయల వరకు రుసుము వసూలు చేస్తూ ఉంటారు. షెడ్ల కేటాయింపుతోనే ఆలయానికి ప్రతి మాసం లక్షల్లో ఆదాయం సమకూరుతున్నా షెడ్లలో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతూన్నరని భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్య పనులు కేవలం జాతర ఉత్సవాల సమయాల్లో తప్పితే మిగతా సమయాల్లో పట్టించుకున్న పాపానపోకపోవడంతో భక్తులు రోగాల బారిన పడుతున్నారు. భక్తుల తాడికి అనుగుణంగా షెడ్లు అందుబాటులో లేకపోవడంతో ఆలయానికి వచ్చిన భక్తులు ఖాళీ స్థలాల్లో టెంట్లు వేసుకుని విందులు, వినోదాలు జరుపుంటుంటారు. ఆలయ పరిసరాల్లో నిత్యం ఏదో విందులు జరుకుంటూ ఉంటారు. విందులో వినియోగించిన ఇస్తారాకులు, ఖాళీ నీటి గ్లాసులు తదితర వాటిలో ఆ ప్రాంతం చెత్తాచెదారంలో నిండిపోతుంది. ఆలయ పరిసరాల్లోని చెత్తా చెదారం తొలగించేందుకు పారిశుద్యం సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించకపోవడంతో భక్తులు రోగాల బారిన పడకతప్పని స్థితి దాపురించిందని భక్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో మరుగుదొడ్లు అవసరమున్నని లేకపోవడం, ఉన్న వాటిలో దుర్గంధం వస్తుండటంతో భక్తులు ఆరు బయటే తమ పనికానిస్తుండటంతో పరిసరాల్లో అపరిశుభ్రంగా మారుతున్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చేయడంతో పాటు భక్తులకు సౌకర్యార్థం షెడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.



ఆలయ పరిసరాల్లోని మరుగుదొడ్డి పరిస్థితి దృశ్యం



ఆలయ పరిసరాల్లో పందుల స్వైరవిహారం చేస్తున్న దృశ్యం

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను గడపగడపకు తీసుకెళ్లాలి

**సిద్దిపేట రూరల్, మార్చి 4, ప్రభాతవార్త:** ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్రావుఠాక్రే, ఏఐసిసికార్యదర్శి రోహిత్చౌదరిలు హైదారాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న క్రమంలో సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల శివారులో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపి కృష్ణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపికృష్ణతో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై అరా తీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు గడగడపకు తీసుకెళ్లి వివరించాలని మాణిక్రావు ఠాక్రే సూచించినట్లు గోపికృష్ణ తెలిపారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. సిద్దిపేటలో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. రాహుల్గాంధీ భారత్ జోడో సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్పై ఉందని తెలిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలని సూచించారని తెలిపారు. పార్టీ నాయకులు రోహిన్రెడ్డి, శివకృష్ణ, ప్రవీణ్రెడ్డి, బాబు, నవీన్, రితేష్ పాల్గొన్నారు.

## సిద్దాపూర్ గ్రామంలో దుర్గా భవానీమాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



మహిళలు కళశాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 4, ప్రభాతవార్త:**

సదాశివపేట మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో శనివారం శ్రీ దుర్గా భవానీమాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఉపేందర్రెడ్డి, కృష్టారెడ్డి, గ్రామ ప్రజల అధ్వర్యంలో గోపూజ, గురుప్రార్థన, వరుణనయనము, గణపతిపూజా, పుణ్యవచనం, పంచగవ్యమేళనము, రక్షాబందనము, యాగశాలాప్రవేశము, ఆఖధదీపస్టాపన, అంకురారోపణ, ధ్వజారోహణము, మాత్నక, చండీహోమము, సర్వతోభద్రమండలాది ప్రతిష్టాంగ సమస్త దేవతావాహనము, మూలమంత్ర అనుష్టానములు, అగ్నిప్రతిష్ట, అవాహిత దేవాతా హవనము, జలాధివాసం, ధాన్యాధివాసం, ఫలపుష్పాధివాసము, శయాధివాసము గుర్తసంస్కారము, యంత్రస్టాసనము, విగ్రహా ప్రతిష్ట, పూర్ణాహుతి, మంగళహారతి అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు గ్రామ మహిళలు కళశాలతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి ఆలయాన్ని చేరుకుని అమ్మవారి ఆలయం వద్ద సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కల్యాణం

**-కోటచింతలలో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రత్యేక పూజలు**



**చౌడపూర్ మార్చి4,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కిష్టంపల్లి=మరికల్ గ్రామంలో గల కోటచింతల బసవేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం శివపార్వతుల కళ్యాణం,అగ్నిగుండం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.కోట చింతల జాతర ఉత్సవాల్లో శనివారం స్థానిక ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పురాతన ఆలయ అభివృద్ధి కొరకు తోడ్పడుతానని,ప్రజలందరూ భక్తిభావంతో మెలిగి,భగవంతుడు ఆశీస్సులు పొందాలని అన్నారు.అనంతరం రంగస్థల నాటక మండలికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్, మరికల్ సర్పంచ్ పాండురంగ ,కిష్టంపల్లి సర్పంచ్ శ్రీనివాస్ ,వైస్ చైర్మన్ నాగరాజు,మఠం రాజశేఖర్,సిద్ధయ్య,రాజేష్,ఉదయ్ ,ఉప సర్పంచ్ కుమ్మరి రాములమ్మ,మేగ్య కిష్టంపల్లి ఉప సర్పంచ్ సునిల్ నాయక్, పెద్ద ఎత్తున వీరశైవులు,మహిళలు పాల్గొన్నారు.

## 13వ వార్డులో చలివేంద్రం ప్రారంభం



**తాండూరు టౌన్ మార్చి4,ప్రభాతవార్త :**
అన్నిదానాల్లోకేలా నీటి దానం మహాగొప్పదని జడ్పిటిసి ధారసింగ్ ,కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం తాండూరు పట్టణంలోని 13వ వార్డు గ్రీన్ సిటీలో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మ్యాతరి ప్రభాకర్ ,మ్యాతరి బసయ్య జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జడ్పిటిసి ధారాసింగ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాబోవు ఎండా కాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి,మధుసూధన్ రెడ్డి,రామ చందర్,నారాయణ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అడ్కిచెర్ల, తట్టెపల్లి గ్రామాలకు బస్సులను పునరుద్ధరించాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు సందీప్‌కుమార్**



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

**పెద్దేముల్, మార్చి 4, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలంలోని అడ్కిచెర్ల, తట్టెపల్లి గ్రామాలకు ఆర్‌టిసి బస్సులను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు డి.సందీప్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తాండూరు డిపో మేనేజర్‌కు భాజపా నాయకులు బంటారం భద్రేశ్వర్, రాము సాగర్, భూమే నర్సింహాతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ గతంలో అడ్కిచెర్ల, తట్టెపల్లి గ్రామాలకు బస్సులు నడిచేవని, రొడ్డు దుస్థితి కారణంగా బస్సులను నిలిపివేసారని అన్నారు. ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు, ప్రజలు, దినసరికూలీలు నిత్యం తాండూరుకు రాకపోకలు సాగించేవారని, బస్సులను నడపకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం రొడ్డు బాగు చేసినందున అడ్కిచెర్ల తట్టెపల్లి గ్రామాలకు బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పంటల సాగు విస్తీరణ గణన పరిశీలన



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
రాష్ట్ర గణంక శాఖ సంచాలకులు డి.దయానందం శనివారం మోమిన్‌పేట మండలంలోని టేకులపల్లి గ్రామంలో ఏరియా ఎన్యుమరేషన్ సర్వే సిటిఓ యాప్,పంటల వివరాలు,సాగు విస్తీరణ గణనను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గణనలో ఎలాంటి తప్పులు దొరకకుండా నిర్వహించాలని సూచించారు.సీటిఓ యాప్‌లో పంటల వివరాల నమో దుకు వచ్చే అధికారులకు రైతులు సహకరించాలని కోరారు.79వ సమగ్ర వార్షిక ఆయుష్ సర్వే చేపట్టడానికి గత సంవత్సరంలో ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురైనారు.అందుకు ఎలాంటి చికిత్సలు తీసుకున్నారు.దానికి సంబంధించిన ఖర్చుల వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు.ఇట్టి సర్వే సేకరణ ద్వారా అభివృద్ధి లక్ష్యాల దిశగా పురోగతి అంచానా వేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు సబంధించిన సమాచారంతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాల రికార్డులను తనికీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి,సి.నిరంజన్ రావు,అర్థ గణాంక శాఖ సహాయ సంచాలకులు మహబూబ్ అలీ,వెంకటరమణ,రంగారావు ఉప గణాంక అధికారి రఘు,రామారావు,డివిజనల్ ఉప గణాంక అధికారి జలంధర్ రెడ్డి, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరికాయల వేలం

**తలకొండపల్లి మార్చి4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం కొబ్బరికాయల వేలం పాట నిర్వహించారు.పాటలో భద్రప్ప జి సత్యనారాయణ గౌడ్,కె.నర్సింహా) గంగాపుర మల్లేష్ 55వేల 500లకు దక్కించుకున్నారు.ఈ వేలంలో ఆలయ చైర్మన్ లట్టుపల్లి రాజకుమార్ రెడ్డి,ఈఓ మోహన్ రావు,ఆలయ అర్చకులు పరవస్తూ రామ చార్యులు,అసిస్టెంట్ ఆంజనేయులు,దేవునిపడకల్ ఉప సర్పంచ్ ,రాజమోని తిరుపతి,మణిక,నరహరి,మణిక రాజు,వాచ్‌మెన్,ఆర్ జంగయ్య గౌడ్,గ్రామస్థులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరికాయల వేలం నిర్వహిస్తున్న దృశ్యం

## సదాసీదగా సర్వసభ్య సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**-సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి**
**-గ్రామపంచాయతీల నిధులు సొంతంగా సమకూర్చుకోవాలి**
**-కొత్తూర్ మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**కొత్తూర్, మార్చి 4, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తూర్ మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో సమస్యలు లేకపోవడం వల్లే ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావడంలేదని అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులు విధిగా జనరల్ బాడీ సమావేశాలకు హాజరైతే గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అలాగే గ్రామపంచాయతీలు సొంతంగా నిధులను సమకూర్చుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి సుమారుగా 10కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. అందువల్ల గ్రామాల్లో సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కారించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అలాగే పల్లె వైద్యశాలలను త్వరగా ప్రారంభించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ శోభ లింగనాయక్, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, తహసీల్దార్ రాములు, ఎంపీటీసీలు పాత్లవత్ జె.కృష్ణయ్య, సర్పంచులు అంబటి ప్రభాకర్, అరుణ రమేష్‌నాయక్, రవినాయక్, చిర్ర సాయిలు, కోఆప్షన్ మెంబర్ విజయ్‌పాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పాలనలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్, మార్చి 4 ప్రభాతవార్త :**
మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసి, వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదని, ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో మైనార్టీల అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్రాల్లో ఈద్గా, స్మశాన వాటికల వద్ద ప్రహరీ నిర్మాణం, మసీదుల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సానుకూలంగా స్పందించి వెంటనే అమెరికాలో ఉన్న మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో విడియో కాల్‌లో మాట్లాడగ, ఎన్నికల కోడ్ ముగియగానే అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదలకు హామీ ఇచ్చారు. అనంతరం మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్, కడ్తాల్ మండలాల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహరెడ్డి, మార్కెట్ చైర్మన్ నాలపురం శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఇర్షాద్, మసీద్ కమిటి అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు జావిద్, ఇమామ్, జహీరుద్దిన్, మైనార్టీ నాయకులు వహబ్, మోహిన్, మహిబూబ్ అలీ, నిజాం, హిమాయత్ అలీ, ఆమెర్, ఖాలెద్, ఆరిఫ్, మైనొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం నాయకులు

## ప్రతి ఒక్కరు యోగా చేయాలి ..అప్పుడే ఆరోగ్యంగా ఉంటారు : ఎమ్మెల్యే ఆనంద్



నాగసాన్‌పల్లి క్వాంటమ్ యూనివర్సీటీలో అంతర శిశువు ధ్యానం కార్యక్రమంలో మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్

**కోట్‌పల్లి, మార్చి 4 ప్రభాతవార్త;**
ప్రతి ఒక్కరు యోగా చేసినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి సమీపంలో ఉన్న క్వాంటమ్ లైఫ్ యూనివర్సీటీలో అంతర శిశువు ధ్యానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అయన మాట్లాడారు. శారీరక మనసిక ఆనారోగ్యలకు మూల కారణాలు తెలుసుకోని తిరిగి ఆరోగ్యాన్ని పోందడం అని స్వచ్ఛమైన అనందం అనుభూతి చెందడం జరుగుతుందన్నారు. మానసిక ధైర్యంతో పూర్తి సామర్థ్యంతో జీవితాన్ని జీవించడం జరుగుతుందన్నారు. అంతర శిశువుని కలిసి చిన్నతనంలో పోందని ప్రేమని భరోసా అందించడం జరుగుతుందన్నారు. సంబంధిత బాంధవ్యాల రిలేషన్ షిప్‌లో అన్యోన్యత సాన్నిహిత్యం పెంపోందించుకోవడం జరుగుతుందన్నారు.చిన్నతనంలో ఏర్పాడిన మానసిక గాయాలను నయం చేసుకోని మరోసారి ఆ దివ్యత్వాన్ని తిరిగి జీవితంలోకి ఆహ్వానించడం అన్నారు. చిన్న పిల్లల వలె జీవితాన్ని ఉల్లాసంగా సృజనాత్మకంగా నూతన దృక్పథంతో జీవించడం అని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందని అనిల్, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, మండల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దశరథ్‌గౌడ్, జిన్నారం ఎంపీటీసీ బందయ్య, క్వాంటమ్ యూనివర్సిటీ, నిర్వహకులు డాక్టర్ న్యూటన్ కొండవీటి, డాక్టర్ లక్ష్మి న్యూటన్ తదితరులు పాల్గోన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు కష్టాలు

## మేడ్చల్ మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆగ్రహం

**మేడ్చల్, మార్చి 4. ప్రభాతవార్త ః**
అధికారుల పని తీరు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందుల పాలవుతున్నారని మేడ్చల్ మండల పరిషత్ సమావేశంలో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మేడ్చల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా జరిగింది. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో అధికారులు నివేదికను తెలియజేస్తున్న సమయంలో పలువురు సభ్యులు వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు. గౌడవెల్లి గ్రామంలోని చెరువు శిఖం భూమి కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, కరంట్ స్థంబాలను వేయాలని గతంలో గుర్తించినా ఇప్పటి వరకు వేడయం లేదని ఆ గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ మండిపడ్డాడు. అదే విదంగా విద్యుత్ సమస్యలను ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచ్‌లు గణేష్, మాంగ్యా నాయక్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన్‌కల్ గ్రామ పరిధిలోని అసైన్‌భూమిలో నుండి వెంచర్ నిర్వహకులు రోడ్డు వేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, వెంటనే ఆ కబ్జాను తొలగించాలని ఎంపిటిసి ఆశా సుల్తానా డిమాండ్ చేశారు. మేడ్చల్‌లో పోస్టుమార్టం గది లేకపోవడంతో స్థానికంగా పోస్టుమార్టం జరుగకపోవడంతో ఇబ్బంది ఏర్పడిందని మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్ పేర్కొన్నాడు. అదే విదంగా మేడ్చల్ సీహెచ్‌సీ వైద్యులు సమయ పాలన పాటించకపోవడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు సభ్యులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, ఎంపిడిఓ పద్మావతి, వైస్ ఎంపిపి వెంకటేష్ ముదిరాజ్, సింగిల్ విండో చైర్మన్‌లు సురేష్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఆయా శాఖల మండల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, వివిద గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సభ్యులు, అధికారులు

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**-పంచాయతి కార్యదర్శిపై డిపిఒ తరుణ్‌కుమార్ ఆగ్రహం**

**కుల్కచర్ల, మార్చి 04, ప్రభాతవార్త :**
విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డిపిఒ తరుణ్‌కుమార్ హెచ్చరించారు.శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కామునిపల్లి గ్రామంలోఆయన పర్యటించారు.గ్రామంలోని పలు అభివృద్ధి పనులను అకస్మింగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతిలోని రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణలో జాప్యం చేస్తున్న పంచాయతి కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం నూతనంగా నిర్మిస్తున్న పంచాయతి భవనాన్ని పరిశీలించారు.నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సర్పంచ్ మహిపాల్‌రెడ్డికి సూచించారు.అనంతరం గ్రామంలో ఉన్న నర్సరి పల్లె ప్రకృతివనం డంపింగ్‌యార్డ్ క్రిమిటోరియంను సందర్శించారు.నర్సరీలో మొక్కలు ఏపుగా పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎక్కువగా మొక్కలు పెంచి హరితహరం నాటికి అందించాలని అన్నారు.పల్లె ప్రకృతి వనంలో పండ్లు పూలు తదితర వాటిని నాటి వాటి సంరక్షణ భాద్యత తీసుకోవాలని అన్నారు.అసంపూర్తిగా ఉన్న క్రిమిటోరియంను త్వరగా పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావాలని అన్నారు.డంపింగ్‌యార్డ్‌లో తడి పొడి చెత్తను వేరుగా చేసి ఉంచాలని అన్నారు.డంపింగ్‌యార్డ్‌లో ఎరువులను తయారు చేసి వాటిని వినియోగించాలని సూచించారు.మరోసారి గ్రామాన్ని సందర్శిస్తానని అప్పటివరకు అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేయాలన్నారు.లేకుంటే చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిఒ కరీం,కుల్కచర్ల పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,కామునిపల్లి పంచాయతి కార్యదర్శి సుమలత,ఫీల్డ్ అసిస్టెంట్,పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న డిపిఒ తరుణ్ కుమార్

## కవిత కటకటాల్లోకి వెళ్లడం ఖాయం..

**-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**



హాత్ సే..హాత్ జోడో కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:**
కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాంలో కటకటాల పాలవడం ఖాయమని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ మండలం రాళ్లచిట్టంపల్లి గ్రామంలో హాత్ సే..హాత్ జోడో కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. 2014 ఎన్నికల్లో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కి కూర్చున్నాక ఇచ్చిన హామీలను మరిచారని అన్నారు. ఎన్నికల సమయంలో 101 హామీలు ఇచ్చి కేవలం మూడు హామీలు మాత్రమే కేసీఆర్ అమలు చేస్తున్నాడని ఆరోపించారు. ముస్లీంలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని అన్నారు. తెలంగాణకు మొదటి ముఖ్యమంత్రి దళితుడే అని చెప్పి కేసీఆర్ సీఎం కుర్చీ ఎక్కి కూర్చొన్నాడని మండిపడ్డారు. విద్యుత్ కోతలు విధించి రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టివేయడంతో పాటు ఏసీడీ చార్జీలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 వేల కోట్ల అప్పు ఉంటే..తెలంగాణ వచ్చిన తర్వాత 5 లక్షల కోట్లకు చేరిందని దుయ్యబట్టారు. ప్రతి మనిషికి రూ.1.20 లక్షల అప్పు ఉందన్న విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సన్మానాలకు పరిమితమవుతున్నారని, ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నిధులు తీసుకురాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బ్రిడ్జీ మరమ్మత్తుల కోసం రూ.12 కోట్లు తెచ్చామని సన్మానాలు చేసుకుని పనులు మాత్రం గాలికొదిలేశారని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ, అమిత్‌షా లు రాక్షస పాలన చేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో, దేశంలో సుభిక్ష పాలనకు శ్రీకారం చుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మహిపాల్‌రెడ్డి, నాయకులు ఎర్రవల్లి జాఫర్, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అవుశాపూర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



అవుశాపూర్‌లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించదలిచిన సీసీ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 4, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అవుశాపూర్ గ్రామ దళిత బస్తీలో కేంద్ర ప్రభుత్వ నిధుల ( ఎన్‌ఆర్‌ఈజీఎస్ )తో నిర్మించదలిచిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి శనివారం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిధుల శరణ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు కేటాయించడం లేదని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి ఎంపీపీతో పాటు సర్పంచ్ ఏనుగు కావేరి, ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు కొలిచెలిమే వీరేశం, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, పి. సాయిలు, బలరాం, మహేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

**కొడంగల్,మార్చి 4ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవంతో పాటు వార్షికోత్సవాన్ని పాఠశాల విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కటి బోధనతో అలరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాణి మాట్లాడుతు కొడంగల్ మండలంలోనే ప్రత్యేక స్ధానాన్ని ఏర్పరుచుకున్న బాలికల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను కొనియాడారు.విద్యార్థులు సర్వతోముఖాబివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అమె కోరారు.అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి విద్యార్థులను ప్రశంసించారు.ప్రధానోపాదా ్యయులు రాములు అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.అలాగే సిపిఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, చిట్లపల్లి తండా ప్రధానోపాధ్యాయులు దినేష్‌సింగ్,ఉపాధ్యాయులు అబ్దుల్‌హకిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రావులపల్లి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



వార్శికోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులు

**కొడంగల్,మార్చి 4ప్రభాతవార్త**
మండల పరిధిలోని రావులపల్లి జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్శిక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల వార్శిక నివేదికను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామలమ్మ చదివి వినిపించారు. అంగ్లం, తెలుగు మీడియం విద్యార్థులు చేసిన కిట్స్,నృత్య ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,యువకులు,ఉపాధ్యాయ బృంధం ప్రశంసలు కురిపించారు.కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చెర్మేన్ అశోక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి,ఉపాధ్యాయ బృంధం ముత్యప్ప,అశోక్‌లతో పాటు గ్రామస్థులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమల్లిఖార్జునస్వామి జాతర సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**6న జాతర..కల్యాణోత్సవం, అగ్నిగుండాలు,బోనాలు**



శామీర్‌పేట గ్రామంలో జాతర సందర్భంగ ఆలయంలో కొలువుధీరిన శ్రీమల్లిఖార్జునస్వామి, అమ్మవార్ల దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 4, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలో సోమవారం శ్రీమల్లిఖార్జునస్వామి (మల్లన్న) జాతర జరుగుతున్న సందర్భంగ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగతున్నాయి. ఈ జాతర సందర్భంగ శనివారం రాత్రి గంగకు వెళ్లె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం 10గంటలకు దిష్టికుంభం, సాయంత్రం 6గంటలకు గంపలు ఊరేగింపు వెళ్లె కార్యక్రమం, రాత్రి 9గంటలకు ఆలయం వద్ద ఒగ్గుకథ కార్యక్రమం నిర్వహించనున్నట్లు యాదవ సంఘం వారు తెలిపారు. సోమవారం (జాతర) మధ్యాహ్నం 12.35గంటలకు శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణోత్సవం, 2గంటలకు అగ్నిగుండాలు, సాయంత్రం 4గంటలకు బోనాలు సమర్పించే కార్యక్రమం ఉంటుందని అన్నారు. భక్తులు భారీ సంఖ్యలో జాతరలో పాల్గొని శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకోవాలని శామీర్‌పేట గ్రామ పెద్దగొల్ల యాదవ సంఘం వారు కోరారు. 7న ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4వరకు ఒగ్గుకథ, ఆ తరువాత సొడమ్మ, మందపోచమ్మ, ఎల్లమ్మ, గాలి పోచమ్మ,కొండపోచమ్మలకు బోనాలు ఊరేగింపు సమర్పించే కార్యక్రమం ఉంటుందని అన్నారు. భక్తులు పాల్గొని జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు మాణిక్యరెడ్డికి వేయాలి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 4,(ప్రభాతవార్త):**
ఈ నెల 13న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు టీఎస్‌యూటిఎఫ్ అభ్యర్థి మాణిక్యరెడ్డికి వేయాలని ఆ సంఘం జిల్లా గోపా ల్‌నాయక్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కి చర్ల, ఇంద్రానగర్ కస్తూర్బాగాంధీ, గురకుల పాఠశాల ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు సమ స్యలు ఎప్పటిప్పుడు పరిష్కారం చేసే యూని యన్ టీఎస్‌యూటిఎఫ్ అని ఆయన అన్నారు. తమ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కా వాలంటే మాణిక్య రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో టీఎస్‌యూటిఎఫ్ జిల్లా నాయకుడు వెంకటయ్య, శివారెడ్డి, శేఖం గౌడ్, యాదగిరి, మాజిద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తిని హతమార్చిన బాలుడు

## హత్నూర మండలం దౌల్తాబాద్‌లో ఘటన

**హత్నూర మార్చి 4,ప్రభాతవార్త:** హత్నూర మండలం దౌల్తాబాద్ వైన్స్‌లో హత్యకు గురైన వ్యక్తిని గుర్తించినట్లు హత్నూర ఎస్.ఐ.లక్ష్మారెడ్డి తెలిపారు. హత్యకు గురైన వ్యక్తి హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన మంగలి ఆమదయ్యగా గుర్తించినట్లు ఆయన తెలిపారు.వైన్స్‌లోని సిట్టింగ్ రూమ్‌లో హత్య జరిగినట్లు గుర్తించిన సదరు యజమాని సమచారం ఇవ్వ డంతో సంఘటన స్థలానికి వెళ్ళి సంఘటనకు సంబం దించిన వివరాలు ఆరాతీసినట్లు ఆయన తెలిపారు. ఎస్.ఐ.కథనం ప్రకారం హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన మంగలి ఆమదయ్య శుక్రవారం సాయంత్రం దౌల్తాబాద్‌లో ఉండగా, అదే సమయంలో ఆదే గ్రామానికి చెందిన మైనర్ బాలుడు ఆమదయ్యను గమనించి అతని వద్దకు వెళ్ళి,నాకు డబ్బులు ఆవసరము ఉన్నాయి.నాకు ఇవ్వమని ఆడుగగా, నావద్ద ఒకవెయ్యి రుపాయాలు ఉన్నాయి. నాకు మందుతాగే అలవాటు ఉంది, నాకు మందు గురించి అవసరం ఉన్నవి నేను ఇవ్వను అని ఆమదయ్య బదులిచ్చి దౌల్తాబాద్‌లోని రేణుకా ఎల్లమ్మ మైన్స్‌లో మద్యం కొనుగోలు చేసి సిట్టింగ్ రూమ్ లోనికి వెళ్ళగా, మైనర్ బాలుడు, అతనిని అనుసరి సిట్టింగ్ రూమ్‌కు వెళ్ళినాడు, అందరు వెళ్ళె వరకు,మైనర్ బాలుడు,ఆమదయ్యను సిట్టింగ్‌రూమ్‌లో ఉండేలా మాటలు కలిపాడు. అందరు వెళ్ళిపోయగా, డబ్బులు ఇవ్వమని,మైనర్ బాలుడు ఆడుగగా, ఇద్దరి మధ్య మా టాలు పెరిగాయి. అనంతరం మద్యం మత్తులో ఉన్న ఆమదయ్యను కిందపడేసి అతనిపై కూర్చోని, సమీపం లోగల కాళీసీసాతో అతనిని పోడిచి చంపేసి గ్రామానికి వెళ్ళిపోయాడని,మృతుడు ఆమదయ్య వద్దగల ఐదు వందల రుపాయాలు తీసుకొని వెళ్ళిపోయాడని ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు.మృతుని కొడుకు మంగలి మల్లేశం పిర్యాదు మేరకు కెసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ న్నామని ఎస్.ఐ.తెలిపారు. బాలున్ని అబ్బ్రర్వేషన్ హోంకు తరలించినట్లు తెలపారు. సంఘటన స్థలాన్ని ఎస్.ఐ. లక్ష్మారెడ్డి,జిన్నారం సి.ఐ. వేణుకుమార్ సందర్శించారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు


తారా డిగ్రీ కళాశాలలో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థుల దృశ్యం

## తారా డిగ్రీ కళాశాలలో క్లీన్ ఇండియా

**-పరిసరాలను పరిశుభ్రం చేసిన విద్యార్థులు**

**సంగారెడ్డి టౌన్, మార్చి 4, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ)లో శనివారం ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలోని పరిసరాలను ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాలన డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే జీవన విధానం సాధ్యమం అవుతుందని, పరిసరాలు పరిశుభ్రత బాధ్యత అందిరిపై ఉంటుందన్నారు. ప్లాస్టిక్ రహితంగా సమాజాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సిద్దులు, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ పద్మజ, డాక్టర్ అభిజిత్, శివదీప్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## చిలికెపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం


నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 4,ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా ఝరాసంఘం మండలం చిలికెపల్లి గ్రామ ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ఆర్.నవీన్‌కుమార్ తెలిపారు.శనివారం స్థానిక ఐకెపి భవనంలో జరిగిన కార్యావర్గ సమావేశంలో నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షులుగా ఆకుల జగన్నాథం, ఉపాధ్యాక్షులుగా బోయిని తల్జారామ్,కార్యాదర్శిగాఎన్ వెంకటేశం, డైరెక్టర్లుగా ఆకుల వెంకటేశం, ఆకుల రాజు,బోయిని రాజు, నడిల్ల మహేష్,పరుష రాములు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్.నవీన్ కుమార్ తెలిపారు.కార్యాక్రమంలో సర్పంచ్ పి.ఇంద్రామ్మ సత్యనారా యణరెడ్డి, ఉపసర్పంచ్ సి.హెచ్.శ్రీనివాస్, పంచాయతీ కార్యాదర్శి తిరుపతి,స్థానికులు పాల్గొన్నారు.

## రూ.లక్ష ఎల్‌ఓసి అందజేత

**గజ్వేల్, మార్చి 4 (ప్రభాతవార్త):** ఆరోగ్య దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన టప్ప రాములు అనే వ్యక్తి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.లక్ష ఎల్ఓసి కాపీని అందించారు. బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌యా దవ్, రమేష్‌గౌడ్ ఉన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్ళ జాబితాను వాయిదా వేయాలి

**-జిల్లా కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ పాలకవర్గం**


జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

**గజ్వేల్, మార్చి 4 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ళ తుది జాబితాలో అనర్హుల పేర్లు వచ్చాయని, ఇట్టి జాబితాను వాయిదా వేయాలని మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు శనివారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్ళను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని, అధికారులు, మున్సిపల్ చైర్మన్ కుమ్మక్కై తమకు ఇష్టం వచ్చిన విధంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ళ లీస్టును విడుదల చేశార న్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఏమాత్రం సహకరించడంలేదని, ఇప్పుడున్న పరిస్థితుల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళను మరోసారి విచారణ చేయించి అర్హులకు అందించేవిధంగా చూడాలన్నారు. ఏ వార్డులో చూసినా అన ర్హుల పేర్లే లీస్టులో వచ్చాయని, వార్డుల కౌన్సిలర్లు అయివుండి వార్డు ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేకపోతున్నామన్నారు. అలాగే ఇందిరాపార్కు చౌరస్తా నుండి కోటమైసమ్మ రోడ్డు వరకు పనులు నత్తనడకన నడుస్తున్నాయని, గతంలో సైతం రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆర్డీఓ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే మున్సిపల్ అధికారులు, ఆర్‌అండ్‌బి అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చి రోడ్డు విస్తరణ చేపట్టాలని, ఇందిరాపార్కు కూడళి ని సుందరీకరించాలని, అంతేకాకుండా గతంలో రోడ్డు విస్తరణలో నష్టపో యిన బాధితులకు నష్టపరిహారం, పూర్తిగా ఇల్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్ళను కేటాయించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో పాలకవర్గ సభ్యులు గం గిశెట్టి చందన, శీర్ల శ్యామలమల్లేశం, రజితగౌడ్, అత్తెల్లి శ్రీను, మా మిడి విద్యారాణి, మర్కంటి వరలక్ష్మికనకయ్య, కూరాకుల శ్రీనివాస్, డి.లక్ష్మి, గుంటుకు శిరీషరాజు, బాలమణి, రహీం, అల్వాల బాలేష్, షహనాబేగం తదితరులు ఉన్నారు.

### మహిళల్లో ఆరోగ్య సంరక్షణ పెరుగుదల

అనే మంది మహిళా వినియోగదారులనుంచి సేకరించిన డేటా ఆధారం గా చూస్తే భారతీయ మహిళలు ఆరోగ్యసంరక్షణ పట్ల చురుకైన వైఖరిని ప్రదర్శించారు. గత సంవత్సరంతో పోలిస్తే వైద్య సంప్రదింపులు 23 శాతం పెరిగాయి. ఏటేటా ప్రాతిపదికన వరుసగా 96శాతం ,66శాతం పెరుగుదలతో వేగంగా అభివృద్ధి చెందుతున్నస్పెషాలిటీలుగా ఆంకాలజీ, మానసిక ఆరోగ్యం ఉన్నాయి.ఈ సందర్భగా ప్రాక్టో చీఫ్ హైల్త్ కేర్ స్ట్రాటజీ ఆఫీసర్ డాక్టర్ అలెగ్జాండర్ కురువిల్లా మాట్లాడుతూ ఇటీవలి సంవత్సరాల్లో మానసిక ఆరోగ్య సహాయాన్ని కోరుకునే యువతుల సంఖ్యలో గుర్తించదగిన పెరుగుదల ఉందన్నారు.

## ఆలయ పునర్ నిర్మానానికి విరాళాల వెల్లువ

**హుస్నాబాద్,మార్చి4,ప్రభాతవార్త**

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో గల శ్రీమహా లింగేశ్వర పురాతన ఆలయ పున:నిర్మాణం కోరకు విరాళాలు వెల్లువెత్తుతున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ సంతోషం వ్యక్తం చేసుంతన్నారు.పూరాతన ఆలయమైన ఈ శివాల యాన్ని పున:నిర్మించేందుకు అదే గ్రామానికి చెందిన అలుమల్ల మంజూల భాస్కర్‌రెడ్డిలు శనివారం రోజున సర్పంచ్ రమేష్‌కు రూ 1లక్ష నూట పదహారు రూపాయల భారీ విరాళాన్ని ఇవ్వగా గ్రామానికి చెందిన మౌనికదయాళ్‌శర్మలు రూ516, అశోక్‌కుమార్ రూ5116,గౌరిశెట్టి భారతవ్వ తన భర్త జ్ఞాపకార్థం రూ 10వేల ఒకవంద పదహారు,ఐలేని నరసింహారెడ్డి 5వుల ఒక వంద పదహారు,సిద్దిపేట ల్యాండ్ సర్వేయర్ వంశీకృష్ణ రూ 1వెయ్యి ఒక వంద పదహారు రూపాయలు విరాళం అందించగా శ్రీరామ గ్రానైట్ తరుపున బత్తుల సతీష్ ఉద్యారం 400 గజాలకు గ్రానేట్‌ను అందజేసినట్లు సర్పంచ్ రమేష్ తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ నెల్లి శ్రీనివాస్,అలుమల్ల రాంరెడ్డి,అలుమల్ల మల్లారెడ్డి,ఉప్పరపల్లి సుదర్శ నం,నార్లపురం సత్తయ్య,వెల ్ండి రాజేంద్ర ప్రసాద్,గవ్వ ముకుందరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంలో మహిళల పాత్ర కీలకమైనది

**-జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని**

**హుస్నాబాద్,మార్చి4,ప్రభాతవార్త**

కుటుంబంలో మహిళల పాత్ర కీలకమైనదని జూనియర్ సివిల్ జడ్జి శివరంజిని అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్జ్ శివరంజిని హాజరై మహిళలతో బతుకమ్మ ఆటలు ఆడి అలరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కుటుంభంలో మహిళల పాత్ర కీలకమైనదని,తాను ఎక్కడ ఉన్నా తన ఆలోచన మొత్తం కుటుంబ సభ్యులు,పిల్లలయ యోగక్షేమాలపై ఉంటుందన్నారు.మహిళ ఒక చెట్టు వేరులాం టిదని,అది బాగుంటేనే మంచి పూలు,ఫలాలు వస్తాయన్నారు.మహిళలు తమ పిల్లలను సక్రమంగా పెంచుకుంటూ కుటుంబ బాధ్యతలు వారిపై మోపాల న్నారు. ఒక్కసారి నేరం చేసినా వారు నేరస్థులే అవుతారని చట్టం ముందు అందరూ సమా నమే అన్నారు.ప్రతీ మహిళ తన పిల్లలను ఏవిందగా చూసుకుంటారో తన అత్తామా మలను సైతం అదేవిధంగా చూసుకోవాలన్నారు.నేరం చేయడానికి ఒక్క క్షణం క్షనికావేశం చాలని,అందుకే గొడవలు జరిగినప్పుడు మాటమాట పెంచుకోవద్దన్నారు. తాను చూస్తున్న ఎక్కువ కేసుల్లో భూములు,భార్య భర్తల పంచాతీలే ఉన్నా యన్నారు. అంతేకాకుండా మగవారు సైతం ఆడవారిని మనశ్శాంతిగా చూసుకో వాలని మహిళ బాగుంటే కుటుంబమంతా బాగుంటుందన్నారు.ఈ గ్రామ సర్పంచ్ బత్తిని సాయిలు,న్యాయవాదులు కన్నోజు రామకృష్ణ,సాయిని మల్లేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష దైవాలు తల్లితండ్రులు

**హుస్నాబాద్,మార్చి4,ప్రభాతవార్త**

ప్రత్యక్ష దైవాలు తల్లితండ్రులు అని ప్రిన్సిపాల్ కృష్ణవేణి అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో తల్లితండ్రుల పోజోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడు తూ విద్యార్థులు తమ తల్లితండ్రులతో పాటు గురువుల పట్ల ఎల్లప్పుడు భక్తిశ్రద్దలతో ఉండాలని,వారిని గౌరవించాలన్నారు.ఈ కాలంలో దేశం ప్రపంచంలోనే కీర్తించబ డడానికి కారణం మన దేశ కుటుంబ వ్యవస్థేఅన్నారు.అనంతరం తల్లితండ్రుల పాదాలను తమ పిల్లలతో క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ మల్లేపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,డిజిఎం లక్ష్మన్‌రావు,ఆర్ఐ రాజు,నాయుడు, ఎవొ తిరుపతి,సతీష్,రాజు,సుమలత,నిరోషాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం ఇవ్వకుండా పనులు చేయొద్దు

**-టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి...**

**హుస్నాబాద్,మార్చి4,ప్రభాతవార్త**

గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసిత ఆడ బిడ్డలకు ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించకుండానే పోలీస్ బలగాలతో నిర్వాసితులను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రాజెక్టు పనులు నిర్వహించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి మండిపడ్డారు.శనివారం రోజున ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసిత మహిళలకు తగిన న్యాయం చేసాకే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ నాయకులతో కలసి ధర్నా నిర్వహించారు.ఈ సందర ్భంగా లింగమూర్తి మాట్లాడుతూ పరిహారం అందించాకే పనులు ప్రారంభించాలని పనులను అడ్డుకునే ప్రయత్నం చేసిన నిర్వాసితులను పోలీసులు అరెస్టు చేసి కోహెడ,మద్దూర్ పోలీస్ స్టేషన్లకు తరలించడం బాదాకరమైన విషయమన్నారు.నిర్వాసితుల అరెస్టును నిరసిస్తూ ధర్నా చేపట్టినట్లు తెలిపారు.ఈ ధర్నాలో పాల్గొన్న తమ నాయకులను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు.భూ నిర్వాసితులకు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని లింగమూర్తి స్పష్టం చేశారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**సిద్దిపేట రూరల్, మార్చి 4, ప్రభాతవార్త :**

యువత క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ప్రతినిధులు మహమ్మద్ యూసుఫ్, మొహమ్మద్ ఖదీర్, జవన రమేష్, సయ్యద్ షాకిర్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో సాజిత్ అరుంధతి చిన్ని యూత్‌కు శనివారం క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు అదేశాల మేరకు యువకులకు క్రికెట్ కిట్ అందించడం జరిగిందన్నారు. క్రీడాలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. వంశీధర్‌రావు అదేశాల మేరకు ఫౌండేషన్ అధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడు తామన్నారు. పేదలను అదుకోవడానికి ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు.

## పెద్దమ్మ ఆశీస్సులతో అందరూ బాగుండాలి

**దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** పెద్దమ్మ అశీస్సులతో అందరూ బాగుండాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని మల్లుపల్లిలో ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ అలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ పెద్దమ్మ అశీస్సులతో ముదిరాజ్ సోదరులు గ్రామస్తులు అందరూ బాగుండాలని అకాంక్షించారు. ముదిరాజ్ సంఘం సభ్యుల విన్నపం మేరకు అలయ కాంపౌండ్ నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవరాజు, మల్లన్నగారి బిక్షపతి, ముదిరాజ్ సంఘం సభ్యులు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**వర్గల్, మార్చి 4 (ప్రభాతవార్త):** వర్గల్ మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి జాలిగామ లతా రమేష్‌గౌడ్ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. అనంతరం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇదిలా వుండగా ఎంపిపి లతా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గడా అధికారి ముత్యంరెడ్డి, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ నక్క బాల వెంకన్న

**దుబ్బాక మార్చి 4, ప్రభాతవార్త:** దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులో ప్రభుత్వం మోడల్ స్కూల్ లో నూతన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ని శనివారం ఎన్నుకోవడం జరిగింది. మండల ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుప్రియ, మండల విద్యధికారి ప్రభుదాస్, ఆధ్వర్యంలో పాఠశాల విద్యర్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.అనంతరం పాఠశాల నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికల్లో భాగంగా ఎస్ఎంసి చైర్మన్ నక్క బాల వెంకన్న,వైస్ చైర్మన్ గా తీర్ణహరి రాధా, సభ్యులుగా పి శ్రీనివాస్, జ్యోతి, అనిత,వి మంగ,రేష్మ, శ్రీకాంత్, ఆడెపు వాణి,లను విద్యర్థుల తల్లిదండ్రులు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బాల వెంకన్న మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు పాఠశాల విద్యర్థుల తల్లిదండ్రులకు,ప్రజాప్రతినిధులకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కూరుపాటి బంగారయ్య, నంద్యాల శ్రీజ శ్రీకాంత్,ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు చంద్రసాగర్, ఎంపిటిసి లచ్చుమ్మగారి రాంరెడ్డి, సర్పంచ్‌లు గుండా శంకర్,కండ్లకుయ్య పరుశరాములు,పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**దుబ్బాక మార్చి 4,ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా దుబ్బాక పట్టణంలో శనివారం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిడిపిఒ చంద్రకళ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఒ, అధికారిని చంద్రకళ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా అంగన్వాడి టీచర్లకు ఆటలపోటీలు నిర్వహించడం జరిగింది.ప్రపంచ మహిళ దినోత్స వాన్ని ప్రతి మహిళ ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు.మహిళలు, చిన్నపిల్లల సంరక్షణ కోసం అంగన్వాడి కేంద్రలు దోహదపడుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి సూపర్వైజర్లు అనురాధ, రాజేశ్వరి, స్వరూప,అమేతుల్ మార్టిన్ ఫారిన్, రేణుక,విజయలక్ష్మి,గిరిజ, టీచర్లు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన ఎఫ్‌డిసి చైర్మన్, మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, మార్చి 4 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ళ తుది జాబితాలో అనర్హులకే అధికంగా వచ్చాయని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్‌లు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి లబ్ధిదారుల జాబితాలో లోపాలు ఉన్నాయని, వాటిని తక్షణమే పరిగణలోకి తీసుకోవాలని, అలాగే ప్రజాప్రతినిధులకు అన్ని విధాలా తోడ్పాటు అందించేందుకు నిజమైన లబ్ధిదారులను గుర్తించే విషయంలో పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి హరీష్‌రావుకు విన్నవించారు. మంత్రి హరీష్‌రావు స్పందిస్తూ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి అన్ని విషయాలు చర్చించిన తర్వాతే లబ్ధిదారులకు ఇళ్ళను కేటాయించాలని ఆదేశించినట్లు ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్‌లు తెలిపారు.

## సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు మేలు

**డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి**

**కొండపాక, మార్చి 4, ప్రభాతవార్త**

సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నడని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేవంధర్ రెడ్డి అన్నారు. శనివారం తహసీల్దార కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాధి ముభారక్ చెక్కులను 33 మంది లబ్ధిదారులకు ఎంపిపి ర్యాగల్ల సుగుణ దుర్గయ్యతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలో ఆర్థికంగా వెనుకబడ్డ వారిని అదుకునేందుకు కళ్యాణ లక్ష్మి, షాధి ముభారక్ పథకాలను ప్రవేశపెట్టడన్నారు. పెళ్ళి చేసుకునే ఆడ పిల్లలకు మేన మామల సీఎం కేసీఆర్ పిండ్లికి ముందుంటున్నడని తెలపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామేశ్వర్, ఎంపిడిఓ రాంరెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి, సర్పంచులు పొడిశెట్టి శ్రీనివాస్, అమ్ము ల రమేష్, ముస్త్యాల కనకయ్య, ఎంపిటిసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా, ఎంపిటిసి ఖమ్మంపల్లి యదగిరి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు మంచాల కనకరాములు, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## కిసాన్ సంఘ్ రైతులకు అండగా ఉంటుంది

**కొండపాక, మార్చి 4, ప్రభాతవార్త**

రైతులకు హక్కులు సాధించడంలో భారతీయ కిసాన్ సంఘ్ రైతులకు అండగా ఉంటుందని అ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గూడ మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం అంకిరెడ్డిపల్లి, వెలికట్ట క్రాస్ రోడ్డులో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర పిలుపు మేరకు కిసాన్ సంఘ్ అవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండాలను ఎగురవేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతితంగా రైతుల హక్కుల కోసం ఈ సంఘ్ పోరాటం చేస్తుందన్నారు. రైతుల పండించిన ధాన్యనికి మద్దతు ధర లభించి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొండపాక మండల అధ్యక్షుడు సుంకరి పర్షరాములు, ఉపాధ్యక్షుడు బిక్షపతి, రైతులు నవీన్, నితీన్, ఉడతల స్వామి, హమాలీ సంఘం సభ్యులు చంద్రయ్య, ఐలయ్య, కనకయ్య, నర్సింలు, కుసుంభ శ్రీనివాస్‌రావు, రమేష్, రాసుల మోతయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సదస్సుకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

**కొమురవెల్లి, మార్చి 4,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంటం స్వామి, గ్రామ ఉద్యమకారులు, నాయకులతో కలిసి వాల్‌పోస్ట ర్‌ను అవిష్కరించారు. ఈనెల 12న హైదారాబాద్‌లో అత్మగౌరవ సదస్సు నిర్వ హిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంటం స్వామి తెలిపారు. అత్మగౌరవ సదస్సుకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర, రాష్ట్రంలోని ఉద్యమకారుల ప్రస్తుత పరిస్థితిని వివరించారు. సదస్సును విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అంబటిపల్లి ఈశ్వర్, మల్లేశం, గోనె భాస్కర్, రమేష్, నమిరెడ్డి రేణుకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జవాబుదారీతనం లేని రెవెన్యూ అధికారులతో ప్రజలు గోస

**బిజెపి మండల అధ్యక్షులు : వెంకటేశం**

**కోహెడ, మార్చి 4, ప్రభాతవార్త :** జవాబుదారీతనం లేని రెవెన్యూ అధికారులతో ప్రజలు గోస పడుతున్నారని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన బర్ల కనకవ్వ-కనకయ్య కూతురు బర్ల మానస వివాహం సందర్భంగా కళ్యాణ లక్ష్మీ పథకం కోసం దరఖాస్తు చేసుకొని యేడాది అవుతుందని తహశీల్దార్ కార్యాలయంకు 4 నెలల క్రితం చెక్ వచ్చిందని తెలిపారు. ఇంటిపేరు మిస్టేక్ ఉందంటూ చెక్ అర్డీఓ కార్యాల యానికి తిరిగి పంపించారని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ చెక్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేదన్నారు. కనకవ్వ ఇంటికి వెళ్లి దరఖాస్తును పరిశీలిస్తే అధికారుల తప్పిదమే కనిపిస్తుందన్నారు. అధికారుల తప్పిదాలతో మండల వ్యాప్తింగా పెండింగ్‌లో ఎన్నో కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఉన్నాయన్నారు. అధికారుల తప్పిదంతో నిలిచిపోయిన కళ్యాణ లక్ష్మీ చెక్కులను వెంటనే లబ్దిదారులకు అందేలా చూడాలని లేని పక్షంలో నిరసనలు చేపడుతామన్నారు.

## గిరిజన మహిళపై అనర్హత వేటు సరికాదు

**గిరిజన సంఘాల నాయకుల వెల్లడి**

**నర్సాపూర్, మార్చి 3.ప్రభాతవార్త:.** ఎన్నికల్లో పోటీ చేసి గెలు పొంది నర్సాపూర్ ఎంపిపిగా కొనసాగుతున్న గిరిజన మహిళ పై అనర్హత వేటు వేయడం సరికాదని గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని చిల్డ్రన్ పార్క్‌లో గిరిజన సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎంపిపి జ్యోతి సురేశ్ నాయక్ పైన అనర్హత వేటు వేయడం సిగ్గు చేటని అన్నారు. ఎమ్మె ల్యే అధికార పార్టీకి చెందిన నాయకులు సంబందిత అదికారులు కుమ్ముక్కై ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన జ్యోతి సురేశ్‌నాయక్ పుట్టిన తేదీ సర్టిఫికెట్ తప్పు అని, అంతేగాక చిన్న వయసు ఉందని ఎంపిటిసీ కి అర్హత లేదని సస్పెండ్ చేయడం మంచిది కాదన్నారు. అభివృద్ధి పనులు చేయలేని వారు ఒక గిరిజన మహిళా జ్యోతి ఎంపిపి కావడం జీర్ణించుకోలేని ఆర్థికంగా వెనకబడి ఉన్నదని తెలిసి అధికార పార్టీ నాయకులు, అధికారులు కుమ్ముక్కై ఈ విదంగా సస్పెండ్ చేశారని వెల్లడించారు. ఈవిషయంలో కుమ్ముక్కైన నాయ కులకు తగిన బద్ది చేబుతామని గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు.సురేశ్‌నాయక్, నరేశ్‌జాదవ్,దేవిసింగ్ సాలీ, సుజాత తదితర గిరిజన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో పూజలు, అన్నదానం

**నర్సాపూర్, మార్చి 4 .ప్రభాతవార్త:.** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్క రించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధా కర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి,బిక్షపతిగౌడ్, మాణయ్య,మోహన్, సుధాకర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి**

**నర్సాపూర్, మార్చి 3 .ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి లు అన్నారు.నర్సాపూర్ పట్టణంలోని డాన్ బాస్కో స్కూల్ లో శుక్రవారం రాత్రి డాన్ బాస్కో స్కూల్ డైరక్టర్ నర్సిరెడ్డి అధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈవార్షికోత్సవ కార్యక్ర మానికి ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరవ్వగా పాఠశాల డైరక్టర్ నర్సిరెడ్డి, కరస్పాండెంట్ యశ్వంత్ రెడ్డి లు హాజరయ్యారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువాలన్నారు.ఉన్నత స్థాయికి ఎదగి జీవితంలో ఉన్న తశిఖరాలను చేరుకోని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని ఆయన సూచించారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ మహనీయులు ఆశయాలనూ ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు వారి బాటలో పయనిం చాలన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా మంచి అలవాట్లను అలవర్చుకొని చదువు పై శ్రద్ధ వహించి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ మాట్లాడుతూ డాన్ బాస్కో స్కూల్ లో మంచి విద్యాబోధన జరుగుతుందని అన్నారు. ఈమేరకు పాఠశాల యాజమాన్యం నిరుపేదలైన పిల్లలకు పీజులో కొంత రాయితీని కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఎవరైనా తల్లి దండ్రులు లేని అనాథ పిల్లలకు 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఉచితంగా విద్యనందిస్తానన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి లు పాఠశాల డైరక్టర్ నర్సిరెడ్డి ని అబినందించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు చేసిన డాన్స్‌లు పలువురిని అలరించారు. ఈకార్యక్రమంలో డాన్ బాస్కో స్కూల్ డైరక్టర్ నిర్సరెడ్డి తో పాటు కరస్పాండెంట్ యశ్వం త్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మేఘన పాల్గొన్నారు.

## బిజెపిలో పలువురి చేరికలు

**నర్సాపూర్, మార్చి 4 .ప్రభాతవార్త:.** నర్సాపూర్ మండలంలోని కాగజ్ మద్దూర్‌లో శనివారం బిజెపి పార్టీలో పలువురు నాయకులు చేరారు.నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ అధ్వర్యంలో నర్సాపూర్ మండలం కాగజన మద్దూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు నర్సాపూర్‌లో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ సమ క్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముర ళీయాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రభుత్వం చేస్తున్నఅభివృద్ధి పనులను చూసి యువకులు, నాయకులు బిజెపి పార్టీలో చేరుతు న్నారని అన్నారు. నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ తో పాటు కాగజ్ మద్దూర్ వార్డు సభ్యులు వెం కటేశ్‌గౌడ్, బాల్‌నర్స య్య, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, నర్సాపూర్ కౌన్సిలర్‌లు బుచ్చేష్‌యాదవ్, లతరమేశ్ యాదవ్, ఎరుకలి యాదగిరి, పట్టణ అధ్యక్షులు ఆంజ నేయులు గౌడ్, నాయకులు శంకర్, బాల్‌రాజు, దయాకర్‌గౌడ్, చంద్ర, నాగేష్‌గౌడ్, సురేష్‌గౌడ్ కాగజ్ మద్దూర్ పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు

**-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్**

**మర్కుక్, మార్చి 4 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ సాగుతో తక్కువ పెట్టుబడి అధిక లాభాలు పొందవచ్చని, రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు మొగ్గు చూపా లని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ తెలిపారు. శనివారం మర్కుక్‌కు చెందిన జైపాల్‌రెడ్డి తన వ్యవసాయ భూమిలో నూతనంగా ఆయిల్‌ఫామ్ తోటను సాగు చేస్తున్న సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగేం దర్‌రెడ్డితో కలిసి ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంట సాగు చేస్తున్న రైతులకు ఆయిల్‌ఫామ్ చట్టము 1993 ద్వారా వారి ప్రయోజనాల పరిరక్షణ కల్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రజినీకాంత్, విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న మల్లికార్జున్

## పాలకులు మారినా వారి విధానాలు మారలేదు

**-సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్**

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి4 ప్రభాతవార్త:**
కేంద్రంలో, రాష్ట్రంలో పాలకులు మారినా వారు అవలంభించే విధానాలు మాత్రం మారలేదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మాజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ఏప్రిల్ 5 ఢిల్లీలో నిర్వహిస్తున్న ర్యాలీ జయప్రదానికై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు రైతులకు, కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని, సంపద మొత్తం అంబానీ, ఆదానీలకు కట్టబెడుతూ సామాన్య ప్రజల నడ్డీ విరుస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను తుంగలో తొక్కి పరిశ్రమ యజమానులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లు తెచ్చారని గుర్తు చేశారు. ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వం ప్రాంతం, కులం, మతం పేరుతో దాడులు చేయిస్తూ పబ్బం గడుపుతుందన్నారు. ఇటువంటి అనేక ప్రజా సమస్యలపై నిర్వహించే ఛలో ఢిల్లీ పిలుపు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, ఉపాధ్యయులు కదారి నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు గీత, నర్సింలు, పోచయ్య, లింగం, బాబు, సీతక్క, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాగన్‌పల్లిలో ఉపాధ్యాయులైన విద్యార్థులు



విద్యార్థులు స్వయం పాలన జరుపుకుంటున్న దృశ్యం

**కంగ్టి, మార్చి 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగన్‌పల్లి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల(ఎంపియుపిఎస్)లో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చూడచక్కని డ్రస్సులతో కండ్లకు అద్దాలు పెట్టుకుని పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో సందడితో పండగ వాతావరణం కానవచ్చింది. తమ తోటి విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులు పాఠాలు భోదించడం ఆకట్టుకుంది. డిఈఓగా బాధ్యతలు చేపట్టిన వెన్నెల పాఠశాలకు హుందాగా చేసుకుని పాఠశాలను తనికీ చేసి రికార్డులు పరిశీలించడం, ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు చేయడం హైలెట్‌గా నిలిచింది. ప్రధానోపాధ్యాయులుగా సాయిరాం, ఉపాధ్యాయులుగా విద్యార్థులు ఒక రోజు విధులు నిర్వహించారు. ఉత్తమంగా విధులు నిర్వహించిన ఒక రోజు ఉపాధ్యాయులు, అధికారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగ్‌శెట్టి, ఉపాధ్యాయులు నర్సింలు, ఫెరోరజ్ అలి, మౌనిక ప్రత్యేకంగా అభినందించారు.

## 6న మంత్రి హరీష్‌రావు జహీరాబాద్ పర్యటన

**-కోహీర్ పిహెచ్‌సిని పరిశీలించిన ఎమ్మెల్యే**



పిహెచ్‌సిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం

**జహీరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ఈ నెల 6వ తారీఖున రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖా మాత్యులు తన్నీరు హరీష్‌రావు ు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్‌లో 11 కోట్ల 50లక్షలతో నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించనున్నందున శనివారం నిర్మాణం, ప్రారంభోత్సవ పనులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, పిచరాగడి పిఏసిఎస్ చైర్మన్ స్రవంతి అరవింద్‌రెడ్డి, సర్పంచులు, నాయకులు జావీద్, రాజశేఖర్, సంపత్, ఇబ్రాయిల్ బాబి, రాయిస్, విజేందర్‌రెడ్డి, నర్సింలు పాటిల్, అజీమ్, దినకర్, అస్లం, సామూద్, అఖిల్, యూసుఫ్‌పటేల్, సమృద్ధి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మెటల్‌కుంటలో సైబర్ నేరాలపై అవగాహన

**-పాల్గొన్న సిఐ, ఎస్ఐ, హెచ్ఎం, సర్పంచ్**

**న్యాల్‌కల్, మార్చి 4, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామంలో శనివారం హద్నూర్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాల, మూడనమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ఆదేశాల మేరకు జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేశ్ నేతృత్వంలో హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కళా బృంధం బాధ్యులు తమ పాటలతో, ఆటలతో సైబర్ నేరాలు, మూడ నమ్మకాలు, బాల్య వివాహాలు, దొంగతనాలు, పిఓసిఎస్ఏ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ నోముల వెంకటేశం, ఎస్ వినయ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు కుల్‌కర్ణి, గ్రామ సర్పంచ్, మండల సర్పంచులు ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్‌రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### వేడుక చేసుకుంటున్న అమెజాన్

భారతదేశంలో అలెక్సాను విడుదల చేసి ఐదుసంవత్సరాలు పూర్తి చేసుకోవడాన్ని అమెజాన్ వేడుక చేసుకుంటుంది. భారతదేశంలో లక్షలాది మంది వినియోగదారుల అవసరాలను గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఏఐ తీర్చడంతోపాటుగా సంగీతం వినిపించడం స్మార్ట్‌హోమ్ అప్లయెన్స్ నియంత్రించడం సమచారం తెలుపడం అలారంను సెట్ చేయడం రిమైండర్లను ఏర్పరచడం బిల్లు చెల్లింపులు వంటి వాటికి నమ్మకమైన సహచరిగా ఉండటంతోపాటుగా వినోదం సహామరెన్నో అంశాల్లో తోడ్పడుతుంది.

# యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి




క్రీడాకారులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మార్చి4 ప్రభాతవార్త:**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత చదువు, ఉద్యోగంతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ క్రికెట్ టౌర్నమెంట్ పోటీలను శనివారం ఉదయం పటాన్‌చెరు శాసన సభ్యులు జీఎంఆర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల కోసం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడా రంగానికి పెద్దఎత్తున నిధులు కేటాయించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులకు సంపూర్ణ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి కృషి చేయడంలో పాటు మూడు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, దశరథరెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎండీఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు పృథ్వీరాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన గ్రామ కమీటీ సభ్యులు

## జోరుగా గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కమిటీలు

**పటాన్‌చెరు, మార్చి4 ప్రభాతవార్త:**
గడపగడపకు కాంగ్రెస్ పార్టీ నినాదంతో జిన్నారం మండలం జంగంపేట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, సోలక్‌పల్లి శ్రీకాంత్‌రెడ్డిల సమక్షంలో జంగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా తిగుల్ల మహేష్, అలాగే ఉపాధ్యక్షులుగా జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గడ్డమీద సంజీవ, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్, కోశధికారిగా బొక్క శేఖర్‌రెడ్డి, సలహాదారులుగా గోమారం వీరారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దప్పు నర్సింలు, సజాల్‌ఖాన్, బేకరి కృష్ణ, ఎండి ఫయాజ్, జోగు రాజు, సింధు, సురేష్, దప్పు శ్రీనివాస్, గడ్డమీద సుధాకర్, బాలింగ్, నర్సింగ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కుమ్మరి రాంబాబులను, ఉపాధ్యక్షులు గడ్డమీద ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా బొల్లారం సంజీవరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా గడ్డమీద సురేష్, కార్యవర్గ సభ్యులు దోమడుగు శంకర్, దప్పు బాబు, జోగు జైపాల్, వడ్డెపల్లి కుమార్, ఎండి. ఇషాద్ ఖాన్, గుండుకాడి కిరణ్, సులక్పల్లి పెంటయ్య, వంశీ, రవిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ మాట్లాడుతూ ఏర్పాటు చేస్తున్న గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషమని, కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈప రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, సొలక్పల్లి శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు రాజుగౌడ్, నాయకోటి, అందూరు సత్యనారాయణ, పట్నం శ్రీనివాస్, నలూనతరు ఉప సర్పంచి రమేష్, పల్నాటి భాస్కర్, దిలీఫ్ కుమార్, దుర్గేష్, వర్ధన్, శ్రీనివాస్‌గౌడ్, హియాయత్ నగర్ మల్లేష్, వీరేందర్, హరిశంకర్, యనగండ్ల నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం



ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థిని, విద్యార్థులు

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 4, ప్రభాతవార్త ః**
రామాయంపేట మున్సిపాలిటీలోని వివేకానంద విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం నాడు విద్యార్థిని, విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా జరుపుకున్నారు. వీరంతా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలను బోధించడం జరిగింది. కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.రామ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలవమని చెబుతూ సమాజంతో ఉపాధ్యాయుల యొక్క గొప్పతనం మరియు ప్రాముఖనయతను వివరించడం జరిగింది. విద్యార్థులు కూడా తమ యొక్క అనుభవాలను పంచుకున్నారు. ఇందులో భాగంగా డీఈవోగా కె.సాత్విక, ఎంఈవోగా ఎం.జ్యోతిర్మయి, ప్రధానోపాధ్యాయురాలుగా ఎ.రిషిత వ్యవహరించారు.

## సింగూరు పవర్ హౌజ్‌లో నిరసన




సింగూరు పవర్ హౌజ్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**పుల్కల్, మార్చి 4, ప్రభాతవార్త:** టిఎస్‌పిఈ జెఎసి పిలుపు మేరకు మండలంలోని సింగూరు పవర్ హౌజ్‌లో శనివారం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. షీస్ జాక్ చైర్మన్ కె చంద్రయ్య, కో కన్వీనర్ టి శ్రీనివాస్‌ల అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమం విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఎంహెచ్ఎస్ పోచంపాడు చైర్మన్ వి దుర్గా అశోక్, కన్వీనర్ కె పాండయ్యలు మాట్లాడుతూ దశలవారి ఆందోళన కార్యక్రమాలకు ఉద్యోగులు తమ వంతు సహకరించాలని, ఐక్యతతో సమస్యలు సాధించుకోవడం తథ్యమన్నారు. కార్యక్రమంలుఓ జెఎసి సంయుక్త కార్యదర్శులు నాగరాజు, నాగేంద్ర, ఎక్బాల్, ఉద్యోగులు వాసు, ఆంజనేయులు, రాజమణి, ముక్తేశ్వరరావు, హుస్సేన్‌ఖాన్, శివయ్య, జహంగీర్, అక్మణ్, శివయ్య, లక్ష్మమ్మ, ఈశ్వర్, ఆహ్మద్, జయమ్మ, మహేశ్వరి, సుజాత, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్సియల్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**జహీరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని మండల లీగల్ సర్వీసెస్ జహీరాబాద్ కమిటి ఆధ్వర్యంలో మండలంలోని బూచినెల్లి గ్రామంలోని ప్రభుత్వ రెసిడెన్సియల్ కళాశాలలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి కె సూరి కృష్ణ, జూనియర్ సివిల్ జడ్జి జి అనూషలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను కాపాడుకోవాలని, మహిళలకు రక్షణ చట్టాలు ఉన్నాయన్నారు. చట్టాలతో మహిళలకు కలిగే సౌకర్యాలపై వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయవాదులు పాండురంగారెడ్డి, మాణెన్న, ముజాహిద్ అలీ, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.



మంజీరా పైప్‌లైన్ లీకేజీ వద్ద నీటిని త్రాగుతున్న కుక్కలు

## కుక్కలు తాగే నీరే పైప్‌లైన్ల ద్వారా సరఫరా..

**అల్లాదుర్గం, మార్చి4 ప్రభాతవార్త:**
అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామ శివారులోని 161 జాతీయ రహదారి ప్రక్కన పైప్‌లైన్ లీకేజీ అయి రెండు నెలలు కావస్తుంది. ఈ పైప్‌లైన్ లీకేజీ వద్ద పెద్ద గుంత ఏర్పడి నీళ్ల నిలవడంతో దాహం వేసిన కుక్కలు ఇక్కడే నీటిని త్రాగుతున్నాయి. మళ్లీ ఈ నీరే పైప్‌లైన్‌లోకి పోయి గ్రామాలకు సరఫరా అవుతుంది. ఇలా అక్కడక్కడ పైప్‌లైన్‌లు లీకేజీ అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో లీకేజీ అయిన చోట నీరు కలుషితమై కుక్కలు త్రాగడం, చెత్తా చెదారంతో మళ్లీ నీరు ఈ పైప్‌లైన్‌ల ద్వారానే గ్రామాల్లోని మంచినీటి ట్యాంక్‌లకు సరఫరా అవుతున్నాయి. ఈ నీటినే ఇంటికింటికీ మిషన్ భగీరథ పేరుతో సరఫరా చేస్తున్నారు. ఈ నీటినే ప్రజలు త్రాగుతున్నారు. లీకేజీ అయిన పైప్‌లైన్‌లకు మరమ్మత్తులు చేపట్టాలని మిషన్ బగీరథ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని చిల్వర్, అల్లాదుర్గం ఐబీ గిరిజన తండా, అల్లాదుర్గం పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. శుద్ధి చేసిన నీటిని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందిస్తున్నామని అధికారులు గొప్పలు చెప్పడమే తప్ప కలుసితమవుతున్న నీటి విషయంలో మాత్రం తమకేమి పట్లనదన్నట్లుగా వ్యవహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం అధికారులు ఈ పైప్‌లైన్ ప్రక్కనుండే వెళ్తున్నా, లీకేజీ అవుతున్న నీటిని చూస్తున్నా తమకేమి పట్టనట్లు వెళ్లిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మత్తులు పనులు చేయించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన సదస్సు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాబృందం

**కొల్చారం, మార్చి4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో శనివారం స్థానిక సర్పంచి శివ్వప్పగారి మాధవి శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై కళాబృందం చేత ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి మాధవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వాతిప్రియ, వార్డు సభ్యులు శ్రీశైలం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డీఈవో రాధాకిషన్‌ను కలిసిన సమగ్ర శిక్ష అభియాన్ జేఏసీ నేతలు

**కొల్చారం, మార్చి4 ప్రభాతవార్త:**
సమగ్ర శిక్ష అభియాన్ జేఏసీ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌ను కలసి వారి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ విద్యాశాఖలో సమగ్ర శిక్ష అభియాన్ యొక్క పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు చౌరిగారి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, గౌరవ అధ్యక్షురాలు స్వరూప, గౌరవ అధ్యక్షులు రమేష్, వెంకటేష్, సంపత్, శ్రీకాంత్, రాధా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సినిమా షూటింగ్‌ను తిలకించిన ఎమ్మెల్యే



సినిమా షూటింగ్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం

**జహీరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర కాలనీలో కొనసాగుతున్న తిరగబడరాస్వామి సినిమాను డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్న విషయం పాఠకులకు విధితమే. సినిమా నిర్మాత మల్కాపురం శివకుమార్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సినిమా షూటింగ్‌ను తిలకించారు. ఫిబ్రవరి 6వ తారీఖు నుంచి జహీరాబాద్ పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యురాలు మాణిక్యమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, ముత్యాల చందు, నాయకులు వైద్యనాథ్, పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షులు మంజుల, షీలా రమాదేవి రమేష్ తదితరులు ఉన్నారు.

## కోర్పోల్‌లో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

**పుల్కల్, మార్చి 4, ప్రభాతవార్త:**
మండలంలోని సుల్తాన్‌పూర్ జెఎన్‌టియుహెచ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో మండలంలోని కోర్పోల్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కొనసాగుతోంది. గ్రామంలో వారం రోజుల పాటు శిబిరాలు నిర్వహించేందుకు తగు ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన శనివారం గ్రామంలోని ఎంఎన్ఆర్ ఆస్పత్రి వైద్య బృంధం సహకారంతో పాఠశాల విద్యార్థులకుర గ్రామస్తులకు దంతాల పరీక్షలు చేశారు. విద్యార్థులు చిత్ర లేఖనం, మ్యూజికల్ చైర్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బివి రామ్ నరేష్ యాదవ్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్

## తెలుగుదేశం కార్యక్రమంపై సన్నాహక సమావేశం

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి4 ప్రభాతవార్త:**
రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు శనివారం మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏకే. గంగాధర్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంపై నాయకులతో సన్నాహక సమవేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యచరణపై చర్చించారు. కోఆర్డినేటర్ ఏకే. గంగాధర్ మాట్లాడుతూ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తదనంతరం మెదక్ పట్టణంలోని 5వ వార్డులో పాదయాత్రగా ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఏకే. గంగాధర్, నాయకులు అపనర్షుల్, కరీమ్, షాహిద్, లక్ష్మణ్ యాదవ్, దమ్ము యాదగిరి, ప్రభాకర్, కాట్రాయిల నర్సింలు, దుర్గాప్రసాద్, వెంకటేశం, పెంటయ్య, విష్ణుమూర్తి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి సమావేశం

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి3 ప్రభాతవార్త:**
రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు, పార్టీ బలోపేత శనివారం గాంధీ భవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మెదక్ జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**మండల విద్యాధికారి బుచ్చానాయక్**



విద్యార్థులతో మాట్లాడుతున్న మండల విద్యాధికారి బుచ్చానాయక్

**పెద్దశంకరంపేట, మార్చి4 ప్రభాతవార్త:**
పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాధికారి బుచ్చానాయక్ అన్నారు. శనివారం పెద్దశంకరంపేట మండల పరిధలోని చీలపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాటశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని సైతం పరిశీలిం చారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, రామచంద్ర చారి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అల్లాదుర్గం సీఐ జార్జ్**

**పెద్దశంకరంపేట, మార్చి4 ప్రభాతవార్త:**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. శనివారం ఉదయం పెద్దశంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ గ్రామంలో పోలీసులు కమ్యూనిటీ కనెక్టివిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఏవైనా మెస్సేజ్‌లు పంపి ఓటీపీలు అడిగితే చెప్పవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు సంబంధించిన ధృవప్రతాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. సరైన ధృవపత్రాలు లేని వాహనాలను సీజ్ చేశామన్నారు. జాతీయ రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్‌లో వెళ్లవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దశంకరంపేట, అల్లాదుర్గ్, రేగోడ్, టేక్మాల్ మండలాల ఎస్ఐలు బాలరాజు, సత్యనారాయణ, ప్రవీణ్, లింగం, ఆయా మండలాల పోలీసులు పాల్గొన్నారు.

## చౌటకూరు విద్యార్థులకు పాలిటెక్నిక్‌పై అవగాహన



విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చౌటకూరు, మార్చి 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్య అవసరాన్ని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వివరించారు. పాఠశాలలో పాలిటెక్నిక్ విద్య ఒక బంగారు బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యతో కలిగే ప్రయోజనాలపై అవ గాహన కల్పించారు. పాలిటెక్నిక్ విద్యను అందుకుంటే ఉద్యోగ అవకాశాలు మెం దుగా ఉంటాయన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి పూర్తి అయిన వెంటనే పాలిటెక్నిక్ అర్హత పరీక్ష రాయాలని, అర్హత సాధిస్తే పాలిటెక్నిక్ విద్యను అందుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్లాటినమ్ ఇవారా నుంచి అత్యద్భుత ఆభరణాలు

ఈ మహిళా దినోత్సవవేళ అతి సున్నితమైన శ్రేణి ప్లాటినం ఆభరణాలను ప్లాటినం ఇవారా అందిస్తుంది. ఇవి మీ వ్యక్తిగత శైలి ప్రకటనను మరింత ఉన్నతంగా సంక్లిష్టమైన సొగసైన డిజైన్లతో మరింత ఉన్నతంగా మారుస్తుంది. తమ జీవితంలోని ప్రతి అంశాన్నీ స్వీకరిస్తూనే తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే నేటి తరపు అమ్మాయిల్లా స్థిరంగా ఉంటే ప్లాటినం తన చెక్కుచెదరని రూపం, ఆకృతిని నిర్వహిస్తుంది.